# స్వయం వరం

అనగనగా ఒక జమీందారు. ఆయనకు లేక లేక ఒక కొడుకు. ఆ కొడుకువిద్యాభివృద్ధికై జమీందారుగారు విపరీతంగా కృషి చేసిచేసి, కొన్నాళ్ళతరువాత ఆ బాధ్యతను భార్య బంగారమ్మకు ఒప్పగిస్తూ విల్లురాసి వెళ్ళిపోయాడు. భర్త కోరిక ఈడేర్చాలన్న సంకల్పంతో ఆవిడ బస్తీనుంచి పల్లెకు తరలి వచ్చింది. అక్కడున్న చిన్న డాబా గోడలు ఎత్తుచేయించి, ఆమధ్య ఒక చిట్టిగది కట్టించి "నిరాఘాటంగా చదువుకొని మీనాన్న ముద్దు చెల్లించు, బంగారుతండ్రీ' అవటాని కుమార రత్నాన్ని అందులో కూర్చోబెట్టింది. ఒక వయోవృద్ధుని గురువుగా నియమించింది. ఆ యిద్దరూ కాలుకదప నవసరం లేకుండా, భోజనాది వసతులన్నీ సమకూర్చిపెట్టింది.

ఏడాది తిరిగింది. అబ్బాయికి ఆయేటి కాయేడు పైబడుతూందన్నారు బంధుకోటి. బంగారమ్మగారికొడుకు విషయంలోమాత్రం విద్యకీ వివాహం వినాశనకారి కాజాలదంటే కాజాలదన్నారు పెళ్ళికు పిల్లలున్న అమ్మలక్కలు. పిల్లని తను ఏరితే పిల్లవాడి చదువుకి పిసరంతకూడా డోకా వుండదని బంగారమ్మగారికి గట్టినమ్మకం కుదిరింది. సరే అంది

'ఊ' అన్నారు ఊళ్లోచాలమంది. బంగారమ్మగారు గుమ్మందిగే ఘటం కాదు. కొడుకును మేడ దిగనివ్వదు. అందుకని, మోజు గలవాళ్లంతా పిల్లలను వాళ్ళింటికే తీసుకు వెళ్ళేవారు. ఈమాట ఆ నోటా ఆ నోటా ఊరూర పాకింది. బస్తీకాలేజీలో చదువుతున్న చండిక, కాంచనమాల అనే యిద్దరమ్మాయిలు బంగారమ్మగారి బంగారు పిచ్చిక సంగతివిని విస్తుపోయారు. కుతూహలం కలిగింది. చండిక కాంచనమాల వాళ్ల అసలు పేరుకావు రూపరేఖా విలాసాల వల్ల ఇతరులు ఇచ్చినబిరుదులు. చండికనిప్పు రూపాయల్లె ఖంగున మోగుతూ వుంటుంది. రూపాయి అంచు గరుకుల్లా ఆమె మొహం నాగవం లేకుండా ఉంటుంది. కాంచనమాల సన్నగా పొడుగ్గా చక్కగా ఉంటుంది. కెంపులీనుతూ ఉంటుంది ఇద్దరూ పంతం వేసుకుని, ఆ పైనకూడ బలుక్కుని ఒకరోజు ఎవరికీ చెప్పకుండా బంగారమ్మగారిఊరు బయలుదేరారు.

బంగారమ్మగారి ఇంటి గుమ్మంలోనే ఇంకో అమ్మాయికూడా వాళ్ళకి తారసపడింది. ఆ అమ్మాయి పేరు శ్రీదేవి. చక్కగా ఉంటుంది. మంచివాళ్ళకి నెమ్మదస్తురాలుగాను, చెడ్డవాళ్ళకి నాజమ్మగానూ కనబడుతుంది.

ముగ్గురూ చాపమీద కూర్చున్నారు. బంగారమ్మగారు వాళ్ల పేరు పుట్టుపూర్వాలు కనుక్కుంది. రెండునిముషాలు ఆలోచించింది.

"ఓపిల్లలూ మీ ముగ్గురికీ మూడుపనులు చెబుతాను. పదినిముషాలలో పూర్తి చెయ్యాలి. అప్పుడు మా ఇంటికోడల్ని ఎన్నుకుంటాను" అంది.

సరేనన్నారు ముగురూ.

"ఓ చండికా! వసారాలో ఒక గడ్డపాయన ఉంటాడు. పేరు గడ్డంరాజు. మొండి. దేనికీ ఖాతరులేదు నువ్వువెళ్ళి అతగాణ్ని లేవగొట్టాలి. పొలానికి పంపి ఒక బండెడు తాటాకు తెప్పించాలి అతగాడిచేత." అంది బంగారమ్మ

"ఓ అదెంతపని అని ఎగిరి గంతేసింది చండిక.

"పిల్లా నీ పేరేమిటన్నావు? కాంచనమాల కదూ? పడకటింట్లో నా తమ్ముడి పద్దెను దున్నాడు. మహాదొడ్డవాడు చదువులో. ఒక్క అడుగు అలా కరణంగారింటికెళ్ళి, బస్తీలో ఇప్పుడు ఆడుతున్న బైస్కోపు లేమిటో వాళ్ళ అబ్బాయిని కనుక్కుని వచ్చి చెప్పుమను." అంది బంగారమ్మగారు.

"ఓ! ఇంతేకదా" అంది కాంచనమాల విలాసం ఒలకబోస్తూ.

"చిన్నదానా నీ పేరేమిటి?"

"శ్రీదేవి అంటారండి"

"సరే. పెరట్లో గడివాముదగ్గిర బొంత, దిండు వేసుకు కూర్చుని ఏకబిగిని రావుల కొద్దీ ఏదో రాసేస్తున్న జానపాలకవి ఒకడున్నాడు. కవిత్వం రాయించడానికి మా తమ్ముడి పద్దెకుడు వాణ్ణి తీసుకొచ్చాడు. ఇదుగో ఈదస్తావేజు పట్టికెళ్లి కాస్త సాఫు రాసిపెట్టమను. నిమిషంపని అని చెప్పు. కాస్త ముక్కోపి జాగ్రత్త" అంది బంగారమ్మగారు.

*   *   *   *

ముందు బయలుదేరిన చండిక చరచర నడిచి, సరాసరి వసారాలోకి వెళ్ళింది. కుక్కిమంచంమీద కూర్చుని గడ్డం దువ్వుకుంటున్న గడ్డంరాజు కన్నెత్తి చూడలేదు పన్నెత్తి పలకలేదు

"ఏమయ్యోయ్. గడ్డపాయనా. అలా పొలానికెళ్ళి ఓబండి తాటాకులు పట్టించుకురా" అంది చండిక ధీమాగా. గడ్డంరాజు కదలలేదు మెదలలేదు

"ఈ ఇంటికి కాబోయే కోడల్ని నేను తెలుసా?"

గడ్డంరాజు ఉలకలేదు పలకలేదు నిర్లక్ష్యంగా కూర్చున్నాడు

చండికకి ఒళ్లు మండిపోయి పెరట్లోకెళ్ళి పచ్చడిబండపట్టుకొచ్చి, హుంకరించింది.

గడ్డంరాజు కన్నెత్తి చూచి, "మంచి దమ్మ వస్తున్నాను. గంటలో పట్టించుకొస్తా" అన్నాడు.

"విలాసంఒలకబోస్తూ" బయలుదేరిన కాంచనమాల పడకటింట్లోకి వెళ్ళ బంగారమ్మగారి తమ్ముడి భావుకుడని పలకరించి, ఇంటికి కాబోయే కోడల్ని అని చెప్పింది. 'ఓహో అలాగా' అని తలవంచుకు చదువు కొనసాగించబోయాడు.

కాంచనమాల, తను వచ్చినపని చెప్పింది. బతిమాలింది బామాలింది బంగారుతండ్రీ, బావాలకొండా అంది. తనకన్న చిన్నది తనని అలా పిలవడంతో అతను తల ఎత్తి కళ్లు విప్పార్చి, నావకోళంగా చూశాడు కాంచనమాలను.

గడ్డం రాజుని గడగడలాడించింది చండిక. చదువుల రాయుణ్ణి చటుక్కున దారికి తెచ్చింది కాంచనమాల. భావకవి గావు కేకలకి బేజారైపోయింది శ్రీదేవి. ఈ ముగ్గురిలో, బంగారమ్మగారి కోడలు కావడానికి నోచుకున్న చిన్నదెవరు?

వైటోడెంట్
దంతక్రిములను సంహరించే పండ్లపొడి
శ్రీవత్స కెమికల్స్ & డ్రగ్స్ లిమిటెడ్, మద్రాసు-30.

కాస్త వెళ్ళి కనుక్కు రమ్మంది కాంచనమాల. ఎప్పుడూ ఉండే చదువుకి అంతలో ముప్పేమీ ఉండదని హామీ ఇచ్చింది. ఎవరి మాటా వినని విద్యానిధి, కాంచనమాల మాట కాదనలేక కరణం గారింటికి బయల్దేరాడు బైస్కోపు సమాచారంకోసం. దస్తావేజు కాగితం చేతబట్టుకొని, చిన్న చిన్న అడుగులు వేస్తూ బయలుదేరిన శ్రీదేవి, గడ్డివాము నీడలో హోరాహోరీగా కవిత్వం రాసేస్తున్న కవిని నెమ్మదిగా పలకరించింది.

'ఎవరవు తన్వీ. దివినుండి భువికి దిగితివో భువినుండి దివి కేగుచుంటివో' అన్నాడు భావకవి. అంటూ నేనాలిక కరచుకున్నాడు.

"ఈ దస్తావేజు కాస్త సాఫు రాసిపెట్టాలండి" అంది శ్రీదేవి వినయంగా. మన్నూ మిన్నుల మధ్య ఉన్నదంతా అదరిపడేటంత కేక పెట్టాడు కవి. కొంతసేపు తెలుగులోనూ, ఆ తరవాత ఇంగ్లీషులోనూ కోప్పడ్డాడు. 'ఇన్సల్ట్' అనేశాడు. శ్రీదేవి హడలిపోయి కంట నీరెట్టుకుని సరాసరి ఇంట్లోకెళ్ళిపోయి చిక్క మొహం పెట్టుకు కూర్చుంది.

బంగారమ్మగారు సావిట్లోకి రాగానే చండిక గర్వంగా లేచి నిల్చొని, 'గడ్డపాయన్ని పొలానికి పంపేశానమ్మా' అంది.

"మీ తమ్ముడి బావమరది ముందు గునిసినా, చివరికి కరిగిపోయి కరణం గారింటికి కెళ్ళేరత్తయ్యా" అంది కాంచనమాల.

'ఏవేం చేశావుపిల్లా' అంది బంగారమ్మ.

శ్రీదేవి బోరుమంటు, "ఆయన గసిరి కొట్టారండి. దస్తావేజుకు సాపు రాయలేదు" అంది.

"నాతల్లే మా యింటి మాలక్ష్మి. నువ్వే నా యింటికి కోడలుకు దగ్గదానివి" అంది బంగారమ్మగారు శ్రీదేవిని ఆప్యాయంగా దగ్గరకు తీసుకొని. చండిక మండిపడి హుంకరించింది.

"అగుగో అందుకే నువ్వు నా కోడలు కావడానికి పనికి రావన్నది. గడ్డం రాజుని హడలేసిన ఆపెదానివి రేపొద్దున్న నా కొడుకుని నీ చేతి కీలుబొమ్మ చేసుకోవు! ఓ కాంచన మాలా! నువ్వూ నికిరావు. నీ హొయలు నీ సొగసు చూసి మా వాడి చదువు, నా ప్రతిజ్ఞ, ఆ మ రాజు కోరిక బుగ్గిపాలయి పోతాయి. మాకు అన్ని విధాలా తగినది శ్రీదేవే. బంగారు తల్లి" అంది బంగారమ్మగారు.

* * *

ఆ ఊళ్ళోనే ఆకాశమంత పందిరేసి, భూదేవంత అరుగేసి అందుమీద ముత్యాల ముగ్గులూ, రత్నాలరంగ వల్లులూ తీర్చిదిద్ది, తన కుమార రత్నానికి శ్రీదేవికీ పెళ్ళి చేసింది బంగారమ్మగారు. శ్రీదేవి వంటి వెఱ్ఱిబాగుల పిల్ల దొరికింది కాబట్టి, తన కొడుకు చదువు నిరాఘాటంగా సాగుతుందనీ, తన లక్ష్యం సిద్ధిస్తుందనీ మురిసి పోయిందావిడ.

ఇలా కొంతకాలం సాఫీగా సాగిపోయేసరికి ఒక ఏడాది జూన్ 18 న బంగారమ్మగారి కుమారుడూ మెట్రిక్యులేషన్ ప్యాసై ఊరుకున్నాడు. 'రమణ' ★

